إنَّ للهِ تسعةً وتسعين اسمًا ، مائةً إلا واحدًا،

من أحصاها دخل الجنةَ

అల్లాహ్‌కు 99 పేర్లు ఉన్నాయి.
అంటే 100కి 1 తక్కువ వాటిని
కంఠస్తం చేసుకున్న వ్యక్తి స్వర్గంలో ప్రవేశిస్తాడు.

-సహీహ్ బుఖారీ 7392

అల్లాహ్

అర్రహ్మాన్ అర్రహీమ్ అల్ మాలిక్ అల్ ఖుద్దూస్ అస్సలామ్
అల్ మోమిన్ అల్ ముహైమిన్ అల్ అజీజ్ అల్ జబ్బార్ అల్ ముతకబ్బిర్
అల్ ఖాలిఖ్ అల్ బారి అల్ ముసవ్విర్ అల్ గఫ్ఫార్ అల్ ఖహ్హార్ అల్ వహ్హాబ్ అర్ రజ్జాఖ్
అల్ ఫత్తాహ్ అల్ అలీమ్ అల్ ఖాబిదు అల్ బాసిత్ అల్ ఖాఫిద్ అర్ రఫీ అల్ ముఇజ్
అల్ ముజిల్ అస్ సమీ అల్ బసీర్ అల్ హకమ్ అల్ అద్ల్ అల్ లతీఫ్ అల్ ఖబీర్
అల్ హలీమ్ అల్ అజీమ్ అల్ గఫూర్ అష్ షకూర్ అల్ అలియ్యు అల్ కబీర్
అల్ హఫీజ్ అల్ ముఖీత్ అల్ హసీబ్ అల్ జలీల్ అల్ కరీమ్ అర్ రఖీబ్ అల్ ముజీబ్
అల్ వాసి అల్ హకీమ్ అల్ వదూద్ అల్ మజీద్ అల్ బాయిస్ అష్ షహీద్ అల్ హఖ్
అల్ వకీల్ అల్ ఖవి అల్ మతీన్ అల్ వలీ అల్ హమీద్ అల్ ముహ్సి అల్ ముబ్‌ది
అల్ ముఈద్ అల్ ముహ్యియ్ అల్ ముమీత్ అల్ హయ్యు అల్ ఖయ్యూమ్ అల్ వాజిద్
అల్ మాజిద్ అల్ వాహిద్ అల్ అహద్ అస్ సమద్ అల్ ఖాదిర్ అల్ ముఖ్తదిర్
అల్ ముఖద్దిమ్ అల్ ముఅఖ్ఖిర్ అల్ అవ్వల్ అల్ ఆఖిర్ అజ్జాహిర్ అల్ బాతిన్ అల్ వాలీ
అల్ ముతఅల్ అల్ బర్ అత్ తవ్వాబ్ అల్ ముంతఖిమ్ అల్ అఫువ్ అర్ రవూఫ్
మాలికుల్ ముల్క్ జుల్-జలాలి వల్-ఇక్రామ్ అల్ ముఖ్సిత్ అల్ జామి అల్ గని
అల్ ముగ్ని అల్ మాని అద్ దార్ అన్ నాఫి అన్ నూర్ అల్ హది అల్ బదీ అల్ బాఖీ
అల్ వారీస్ అర్ రషీద్ అస్ సబూర్

ఇస్లాం సందేశం

అల్లాహ్ الله

అల్లాహ్ అనేది అరబీ భాషాపదం. ఇది "అల్" మరియు "ఇలాహ్" అనే రెండు పదాలు కలిసి ఏర్పడింది. అల్ అనేది ఇంగ్లీషులో వాడబడే THE వంటి ఉపపదము–ఆర్టికల్. దీని అర్థం నిర్దిష్టమైన, నిర్ణీతమైన, ప్రత్యేకమైన, ఏకైక మరియు వాస్తవమైన అని అర్థం. ఇలాహ్ అంటే ఆరాధింపబడేవాడు, ఆరాధ్యుడు, పూజితుడు, పూజింపబడేవాడు అని మొదలగు అర్థాలు వస్తాయి.

అల్+ఇలాహ్–అల్లాహ్ అంటే నిజ ఆరాధ్యుడు, ఏకైక ఆరాధ్యుడు, సాటిలేని ఆరాధ్యుడు అసలైన ఆరాధ్యుడు అని అర్థం.

هُوَ ٱللَّهُ ٱلَّذِى لَآ إِلَٰهَ إِلَّا

ఆయనే, అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు.

-ఖుర్ఆన్ 59:23

ఇస్లాం సందేశం

الرَّحْمَٰنُ

అర్రహ్మాన్

రహ్మాన్ అంటే **దయామయుడు, కరుణామముడు** అని అర్థం.
తన సృష్టితాలన్నింటికీ అల్లాహ్ రహ్మానే. అర్థించకుండానే అందరి
అవసరాలు తీరుస్తున్నాడు, అందరినీ రక్షిస్తున్నాడు.
బిడ్డలందరికీ మాతృగుణం ఎలానో, అల్లాహ్ దాతృగుణం
కూడా పుణ్యాత్ములకు, పాపులకు ఒకే రీతిగా వుంటుంది.

قُلِ ادْعُوا اللَّهَ أَوِ ادْعُوا الرَّحْمَٰنَ أَيًّا مَّا تَدْعُوا فَلَهُ الْأَسْمَاءُ الْحُسْنَىٰ

అల్లాహ్! అని పిలవండీ, లేదా, అర్రహ్మాన్ (అనంత కరుణామయుడు)!
అని పిలవండీ, ఏ పేరుతో పిలిచినా ఆయనకున్న పేర్లన్నీ అత్యుత్తమైనవే!

-ఖుర్ఆన్ 17:110

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 1/99

ఇస్లాం సందేశం

الرَّحِيمُ

అర్రహీమ్

రహీం అంటే **కరుణామయుడు** అని అర్థం. రహ్మాన్, రహీం రెండు నామాలు దాదాపు ఒకే అర్థాన్ని ఇస్తాయి. తన పట్ల విశ్వాసం లేకున్నా తనకున్న దయాగుణం కారణంగా అందరికీ అన్నీ ఇస్తున్నాడు రహ్మాన్. అల్లాహ్‌ను విశ్వసించి, ఆయన్నే ఆరాధించే వారికి స్వర్గాన్ని ప్రసాదిస్తాననే శుభవార్త నిస్తున్నాడు రహీం.

وَكَانَ بِالْمُؤْمِنِينَ رَحِيمًا

మరియు ఆయన (అల్లాహ్) విశ్వాసుల పట్ల అపార కరుణాప్రదాత.

-ఖుర్‌ఆన్ 33:43

اَلْمَلِكُ

అల్ మాలిక్

మాలిక్ అంటే **రాజు లేక యజమాని** అని అర్ధం. ఈ ప్రపంచానికి అల్లాహ్‌యే కర్త, యజమాని ఇంకా తీర్పు దినానికి యజమాని. ఈ ప్రపంచంలోని ఓ ప్రాంతానికీ లేక ఓ దేశానికి మాత్రమే ఆయన రాజు కాదు. ఆయన రాజులకు రాజు, ప్రపంచానికే చక్రవర్తి, సార్వభౌమాధికారి, పాలకుడు.

فَتَعَلَى ٱللَّهُ ٱلْمَلِكُ

అల్లాహ్ అత్యున్నతుడు, చక్రవర్తి విశ్వాధిపతి.

-ఖుర్ఆన్ 20:114

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 3/99

ఇస్లాం సందేశం

ٱلْقُدُّوسُ

అల్ ఖుద్దూస

ఖుద్దుస్ అంటే **అత్యంత పవిత్రుడు, పరిశుద్ధుడు** అని అర్థం.
అల్లాహ్-అల్ ఖుద్దూస్ తప్ప ఈ ప్రపంచంలో ఎవరూ పవిత్రులు కారు.

يُسَبِّحُ لِلَّهِ مَا فِي ٱلسَّمَٰوَٰتِ وَمَا فِي ٱلْأَرْضِ ٱلْمَلِكِ ٱلْقُدُّوسِ ٱلْعَزِيزِ ٱلْحَكِيمِ

భూమ్యాకాశాలలో ఉన్న వస్తువులన్నీ సార్వభౌముడు,
పరమ పవిత్రుడు, సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు
అయిన అల్లాహ్ పవిత్రతను కొనియాడుతూన్నాయి.

-ఖుర్ఆన్ 62:1

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 4/99

ఇస్లాం సందేశం

اَلسَّلَامُ

అస్సలామ్

అస్సలామ్ **అంటే శాంతిమయుడు, శాంతికి మూలాధారి** అని అర్థం. అల్లాహ్‌యే మన శాంతియుత జీవనానికి ఆధారం. అల్లాహ్–అస్సలామ్ నుండే పవిత్రత, ప్రశాంతత, పరిపూర్ణత నిత్యం ప్రసరిస్తూ వుంటాయి.

هُوَ ٱللَّهُ ٱلَّذِى لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلْمَلِكُ ٱلْقُدُّوسُ ٱلسَّلَٰمُ

ఆయనే, అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. ఆయన విశ్వసార్వభౌముడు, పరమ పవిత్రుడు, శాంతికి మూలాధారుడు, శాంతి ప్రదాత.

-ఖుర్ఆన్ 59:23

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 5/99

ఇస్లాం సందేశం

ٱلْمُؤْمِنُ

అల్ మోమిన్

మోమిన్ అంటే **విశ్వాసాన్ని పరిరక్షించేవాడు** అని అర్థం. మనకు సన్మార్గాన్ని, విశ్వాసాన్ని ప్రసాదించిన ఆ అల్లాహ్‌యే స్వయంగా మన విశ్వాసానికి రక్షకుడు. అల్లాహ్-అల్ మోమిన్ ఆశీస్సులతోనే మనకు విశ్వసనీయత, ఇస్లాం సౌభాగ్యం లభిస్తుంది. ఆయన మాత్రమే మన విశ్వాసాన్ని పరిరక్షించి దానికి సాక్షిగా నిలిచే నిఖిలేశ్వరుడు.

هُوَ ٱللَّهُ ٱلَّذِى لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلْمُؤْمِنُ

ఆయనే, అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు.

ఆయన విశ్వాసాన్ని పరిరక్షించేవాడు.

-ఖుర్ఆన్ 59:23

ఇస్లాం సందేశం

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 6/99

ٱلْمُهَيْمِنُ

అల్ ముహైమిన్

అల్ ముహైమిన్ అంటే **రక్షకుడు, అందరిపై సాక్షి, తన సృష్టిని కనిపెట్టుకొని ఉండేవాడు** అని అర్థం. అల్లాహ్ విశ్వసనీయులైన తన దాసులకు ఎలాంటి హాని జరగకుండా కపాడుతుంటాడు.

అల్లాహ్–అల్ ముహైమిన్ సజ్జనుల విశ్వాసాన్ని పవిత్ర ఖుర్ఆన్‌ను సదా సంరక్షిస్తానని వాగ్దానం చేశాడు.

هُوَ ٱللَّهُ ٱلَّذِى لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلْمُهَيْمِنُ

ఆయనే, అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు.

ఆయన సంరక్షకుడు.

–ఖుర్ఆన్ 59:23

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 7/99

ఇస్లాం సందేశం

ٱلْعَزِيزُ

అల్ అజీజ్

అల్ అజీజ్ అంటే **అత్యంత శక్తిమంతుడు, ఘనతగలవాడు, గౌరవనీయుడు** అనే అర్థాలున్నాయి. అల్లాహ్-అల్ అజీజ్ అధికారం సర్వాన్ని పరివేష్ఠించి ఉన్నది. అత్యంత గౌరవనీయుడు, శక్తిమంతుడు అయిన అల్లాహ్-అల్ అజీజ్ ఒక్కడే ఆరాధనకు అర్హుడు.

وَهُوَ ٱلْعَزِيزُ ٱلْحَكِيمُ

మరియు ఆయనే (అల్లాహ్) సర్వశక్తి మంతుడు, మహా వివేకవంతుడు.

-ఖుర్ఆన్ 59:24

ఇస్లాం సందేశం

ٱلْجَبَّارُ

అల్ జబ్బార్

అల్ జబ్బార్ అంటే **ప్రబలుడు, గొప్ప ప్రాబల్యం గలవాడు, సర్వాధికారి, లోపాలను పూర్తిచేసేవాడు** అనే అర్థాలున్నాయి. అల్లాహ్-అల్ జబ్బార్ ముందు ఎవరూ అధికారం చలాయించ లేరు.

هُوَ ٱللَّهُ ٱلَّذِى لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلْجَبَّارُ

ఆయనే, అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. ఆయన గొప్ప ప్రబలుడు.

-ఖుర్ఆన్ 59:23

ఇస్లాం సందేశం

ٱلْمُتَكَبِّرُ

అల్ ముతకబ్బిర్

అల్ ముతకబ్బిర్ అంటే **గొప్పదనానికి సరోవరం, సర్వాధికుడు, మహనీయుడు, ఘనుడు**, అనే అర్థాలున్నాయి. ముతకబ్బిర్ నామం అల్లాహ్ యొక్క గొప్పతనానికి, ఔన్నత్యానికి, అత్యంత శక్తికి, దయ, క్షమకు సంకేతం.

هُوَ ٱللَّهُ ٱلَّذِى لَآ إِلَـٰهَ إِلَّا هُوَ ٱلْمُتَكَبِّرُ

ఆయనే, అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. ఆయన మహోన్నతుడు.

-ఖుర్ఆన్ 59:23

ఇస్లాం సందేశం

الْخَالِقُ

అల్ ఖాలిఖ్

అల్ ఖాలిఖ్ అంటే **సృష్టికర్త, సృష్టి క్రియలో పరిపూర్ణుడు** అని అర్థం. జీవ, నిర్జీవాలను సృష్టించిన అల్లాహ్ ప్రతిదానికి గడువు, పని తీరు, స్థితి, పరిస్థితిని నిర్ణయిస్తాడు. అల్లాహ్–అల్ ఖాలిఖ్ ఒక్క వాక్కుతోనే ఈ ప్రపంచమంతా ఉనికిలోకి వచ్చింది.

هُوَ ٱللَّهُ ٱلْخَٰلِقُ

ఆయనే, అల్లాహ్! విశ్వసృష్టికర్త.

-ఖుర్ఆన్ 59:24

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 11/99

ఇస్లాం సందేశం

اَلْبَارِئُ

అల్ బారి

అల్ బారి అంటే **విశ్వనిర్మాత, ఏమీ లేకుండా సృష్టించేవాడు.** అల్లాహ్-అల్ బారి ఈ ప్రపంచాన్ని శూన్యంలో నుంచి సృష్టించాడు. అంటే శూన్యంగా వున్న ఈ ప్రపంచాన్ని ఆకాశం, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, భూమి, పశుపక్ష్యాదులు, చెట్లుచేమలు, క్రిమికీటకాలు, మానవ జాతితో నింపాడు.

هُوَ ٱللَّهُ ٱلْخَٰلِقُ ٱلْبَارِئُ

ఆయనే, అల్లాహ్! విశ్వసృష్టికర్త. ప్రతి దానిని సృజించేవాడు.

-ఖుర్ఆన్ 59:24

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 12/99

ఇస్లాం సందేశం

اَلْمُصَوِّرُ

అల్ ముసవ్విర్

అల్ ముసవ్విర్ శాబ్దికంగా **రూపాన్నిచ్చేవాడనే** అర్థాన్నిస్తుంది. ఈ ప్రపంచంలో కోటానుకోట్ల స్త్రీ పురుషులున్నారు. పరస్పరం పోలికలున్నా, ప్రతివారి మధ్య ఎంతో కొంత తేడావుంది. ఆలోచించే వారికి ఇందులో అల్లాహ్-అల్ ముసవ్విర్ అద్భుత సృష్టి కనిపిస్తుంది.

هُوَ ٱللَّهُ ٱلْخَٰلِقُ ٱلْبَارِئُ ٱلْمُصَوِّرُ

ఆయనే, అల్లాహ్! విశ్వసృష్టికర్త.

ప్రతి దానిని సృజించేవాడు రూపాలను తీర్చిదిద్దేవాడు.

-ఖుర్ఆన్ 59:24

ఇస్లాం సందేశం

اَلْغَفَّارُ

అల్ గప్ఫార్

అల్ గప్ఫార్ అంటే **క్షమాశీలుడు, పాపాలను కప్పిపుచ్చేవాడు** అని అర్థం. అల్లాహ్ మన పొరపాట్లను, పాపాలను మన్నించి వాటిపై ఒక తెర వేస్తాడు. మనం నిత్యం చేసే ఎన్నో చిన్నా చితకా పాపాల పట్ల అల్లాహ్ చూసీచూడనట్లు వహిస్తున్నాడు.

وَإِنِّي لَغَفَّارٌ لِّمَن تَابَ وَءَامَنَ وَعَمِلَ صَٰلِحًا ثُمَّ ٱهْتَدَىٰ

ఎవడైతే పశ్చాత్తాపపడి విశ్వసించి మరియు సత్కార్యాలు చేసి సన్మార్గంలో ఉంటాడో, అలాంటివాని పట్ల నేను క్షమాశీలుడను.

-ఖుర్ఆన్ 20:82

ఇస్లాం సందేశం

ٱلْقَهَّارُ

అల్ ఖహ్హార్

అల్ ఖహ్హార్ అంటే **తన సృష్టిపై సంపూర్ణ అధికారం, ప్రాబల్యం, ఆధిక్యత గలవాడు** అని అర్థం.

అందరు అల్లాహ్- అల్ ఖహ్హార్ అధీనంలో ఉన్నావారే.

ءَأَرْبَابٌ مُّتَفَرِّقُونَ خَيْرٌ أَمِ ٱللَّهُ ٱلْوَٰحِدُ ٱلْقَهَّارُ

చాలామంది విభిన్న ప్రభువులు మేలా? లేక, తన సృష్టిపై సంపూర్ణాధికారం గల అద్వితీయుడైన అల్లాహ్ మేలా?

-ఖుర్ఆన్ 12:39

ఇస్లాం సందేశం

اَلْوَهَّابُ

అల్ వహ్హాబ్

అల్ వహ్హాబ్ అంటే **ఉదారంగా దానంచేసేవాడు, ప్రసాదించే వాడు, అత్యధికంగా ఇచ్చేవాడు, వరప్రదాత** అని అర్థం.

رَبَّنَا لَا تُزِغْ قُلُوبَنَا بَعْدَ إِذْ هَدَيْتَنَا وَهَبْ لَنَا مِن لَّدُنكَ رَحْمَةً ۚ إِنَّكَ أَنتَ الْوَهَّابُ

ఓ మా ప్రభూ! మాకు సన్మార్గం చూపిన తరువాత మా హృదయాలను వక్రమార్గం వైపునకు పోనివ్వకు. మరియు మాపై నీ కారుణ్యాన్ని ప్రసాదించు. నిశ్చయంగా, నీవే సర్వవరప్రదాతవు.

-ఖుర్ఆన్ 3:8

ఇస్లాం సందేశం

ٱلرَّزَّاقُ

అర్ రజ్జాఖ్

అర్ రజ్జాఖ్ అంటే ఉపాధి ప్రదాత, సర్వపోషకుడు. అని అర్థం. యావత్ప్రపంచానికి సృష్టికర్త అల్లాహ్‌యే. ప్రతి సృష్టిరాశి పోషణ బాధ్యతను ఆయనే వహిస్తున్నాడు. అల్లాహ్- అల్ రజ్జాఖ్ మాత్రమే మనకు ఆహారాన్ని,ఆశ్రయాన్ని, జీవనోపాధిని ఇస్తున్నాడు.

إِنَّ ٱللَّهَ هُوَ ٱلرَّزَّاقُ

నిశ్చయంగా, అల్లాహ్! ఆయన మాత్రమే ఉపాధి ప్రదాత.

-ఖుర్‌ఆన్ 51:58

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 17/99

ఇస్లాం సందేశం

اَلْفَتَّاحُ

అల్ ఫత్తాహ్

అల్ ఫత్తాహ్ అంటే **ఆరంభకుడు, ప్రారంభకుడు, తీర్పుచేసేవాడు, విశ్వన్యాయస్థుడు** అనే అర్థాలున్నాయి.

قُلْ يَجْمَعُ بَيْنَنَا رَبُّنَا ثُمَّ يَفْتَحُ بَيْنَنَا بِالْحَقِّ وَهُوَ الْفَتَّاحُ

మన ప్రభువు మనందరినీ (పునరుత్థానదినమున) ఒకే చోట సమకూర్చుతాడు. తరువాత న్యాయంగా మన మధ్య తీర్పు చేస్తాడు. ఆయనే (సర్వోత్తమమైన) తీర్పు చేసేవాడు.

-ఖుర్ఆన్ 34:26

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 18/99

ఇస్లాం సందేశం

اَلْعَلِيْمُ

అల్ అలీమ్

అల్ అలీమ్ అంటే **సర్వజ్ఞుడు, సర్వసాక్షి, జ్ఞానంగలవాడు** అని అర్థం. విశ్వంలో వున్న ప్రతిదానిపై అల్లాహ్–అల్ అలీమ్ జ్ఞానం పరివేష్టించి వుంది. ఏదీ ఆయన జ్ఞాన పరిధికి వెలుపల లేదు, మరేదీ ఆయనకు తెలియకుండా లేదు.

وَهُوَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ

ఆయనే అల్లాహ్ ప్రతి విషయానికి సంబధించిన జ్ఞానం గలవాడు.

–ఖుర్ఆన్ 2:29

ఇస్లాం సందేశం

اَلْقَابِضُ

అల్ ఖాబిదు

అల్ ఖాబిదు అంటే **వశపరచుకునేవాడు, తాను కోరినవారి జీవనోపాధిని ఉపసంహరించుకునే వాడు, ఉపాధిని తగ్గించే వాడు** అని అర్థం.

وَٱللَّهُ يَقْبِضُ

అల్లాహ్‌యే ఉపాధిని తగ్గించేవాడు.

-ఖుర్‌ఆన్ 2:245

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 20/99

ఇస్లాం సందేశం

الْبَاسِطُ

అల్ బాసిత్

అల్ బాసిత్ అంటే **విస్తరింపచేసేవాడు, తాను కోరినవారికి కరుణను, అనుగ్రహాన్ని విస్తరింపచేసేవాడు, ఆత్మలను శరీరాలలోకి ప్రసరింపజేసేవాడు. ఉపాధిని పెంచేవాడు** అని అర్థం.

وَٱللَّهُ يَقْبِضُ وَيَبْصُۜطُ

ఉపాధిని తగ్గించేవాడు పెంచేవాడు అల్లాహ్‌యే.

-ఖుర్‌ఆన్ 2:245

ఇస్లాం సందేశం

اَلْخَافِضُ

అల్ ఖాఫిద్

అల్ ఖాఫిద్ అంటే **లొంగదీసే వాడు, అహంకారుణ్ణి అవమాన పరుచేవాడు, హీనపరిచేవాడు** అని అర్థం.

خَافِضَةٌ رَّافِعَةٌ

అది(పునరుత్థాన దినం) కొందరిని హీనపరుస్తుంది, మరికొందరిని పైకెత్తుతుంది.

-ఖుర్ఆన్ 56:3

ٱلرَّافِعُ

అర్ రఫీ

అర్ రఫీ **అంటే పైకెత్తేవాడు,**
ఉన్నత స్థానాలు గలవాడు అని అర్థం.

خَافِضَةٌ رَّافِعَةٌ

అది(పునరుత్థాన దినం) కొందరిని హీనపరుస్తుంది,
మరికొందరిని పైకెత్తుతుంది.

–ఖుర్ఆన్ 56:3

ఇస్లాం సందేశం

اَلْمُعِزُّ

అల్ ముఇజ్

అల్ ముఇజ్ అంటే **గౌరవప్రదాత, తన దాసులలో తానుకోరిన వారికి శక్తినిచ్చేవాడు** అని అర్థం.

وَتُعِزُّ مَنْ تَشَآءُ

ఓ అల్లాహ్! నీవు ఇష్టపడిన వారికి గౌరవాన్ని (శక్తిని) ప్రసాదిస్తావు.

-ఖుర్ఆన్ 3:26

ఇస్లాం సందేశం

اَلْمُذِلُّ

అల్ ముజిల్

అల్ ముజిల్ అంటే **పరాభవంపాలు చేయగలవాడు,**
తన దాసులను లోబరచుకునే వాడు,
స్వాధీనపరుచుకునే వాడు అని అర్ధం.

وَتُذِلُّ مَن تَشَآءُ

ఓ అల్లాహ్! నీవు కోరిన వారిని పరాభవంపాలు చేస్తావు.

-ఖుర్ఆన్ 3:26

ఇస్లాం సందేశం

السَّمِيعُ

అస్ సమీ

అస్ సమీ అంటే **అంత వినేవాడు, సర్వమూ తెలిసినవాడు** అని అర్థం. అల్లాహ్-అస్ సమీ మాత్రమే అందరి మొరలను ఆలకించేవాడు, ఆదుకొనేవాడు. మన భాష ఆయనకేమాత్రం అడ్డు కాదు. మన ఆలోచనలు, మన హృదయాంతరాళాల్లోని అంతరార్థాలు సైతం ఆయనకు తెలుసు.

أَنَّ ٱللَّهَ سَمِيعٌ عَلِيمٌ

నిశ్చయంగా అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు. అని తెలుసుకోండి.

-ఖుర్ఆన్ 2:244

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 26/99

ఇస్లాం సందేశం

الْبَصِيرُ

అల్ బసీర్

అల్ బసీర్ అంటే **సర్వదృష్టి కర్త, అంత చూసేవాడు** అని అర్థం.
అల్లాహ్-అల్ బసీర్ మనకు చూసే శక్తిని ప్రసాదించాడు.
మనకు చూసే శక్తిని ప్రసాదించిన ఆ అల్లాహ్‌యే
మనల్ని ఎల్లప్పుడూ చూస్తున్నాడు.

وَٱللَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ

మరియు అల్లాహ్ మీరు చేసేదంతా చూస్తున్నాడు.

-ఖుర్ఆన్ 60:3

ٱلْحَكَمُ

అల్ హకమ్

అల్ హకమ్ అంటే **విశ్వ న్యాయాధిపతి, సర్వోత్తమ శాసనుడు, తన దాసులపై పరిపాలన చేసేవాడు, నిష్పక్షపాతంగా తీర్పుచేసేవాడు, తీర్పు ఇచేవాడు** అని అర్థం.

ٱللَّهُ يَحْكُمُ بَيْنَكُمْ يَوْمَ ٱلْقِيَـٰمَةِ فِيمَا كُنتُمْ فِيهِ تَخْتَلِفُونَ

అల్లాహ్ పునరుత్థాన దినమున, మీరు పరస్పరం కలిగి ఉన్న అభిప్రాయభేదాలను గురించి తీర్పుచేస్తాడు.

-ఖుర్ఆన్ 22:69

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 28/99

ఇస్లాం సందేశం

ٱلْعَدْلُ

అల్ అద్ల్

అల్ అద్ల్ అంటే **న్యాయస్థుడు,సరైన తీర్పు మాత్రమే చేసేవాడు, న్యాయనిర్ణేత** అని అర్థం.

وَتَمَّتْ كَلِمَتُ رَبِّكَ صِدْقًا وَعَدْلًا

సత్యం రీత్యా, న్యాయం రీత్యా నీ ప్రభువు (అల్లాహ్)
వాక్కు సంపూర్ణమైనది.

-ఖుర్ఆన్ 6:115

ఇస్లాం సందేశం

ٱللَّطِيفُ

అల్ లతీఫ్

అల్ లతీఫ్ అంటే **సూక్ష్మ గ్రాహి, అతి సూక్ష్మబుద్ధి, విస్తారమైన తెలివి, మృదుహృదయుడు, ఎల్లప్పుడూ సున్నితంగా దయా దాక్షిణ్యాలతో ప్రవర్తించేవాడు** అని అర్థం.

وَهُوَ ٱللَّطِيفُ ٱلْخَبِيرُ

మరియు ఆయన (అల్లాహ్) సూక్ష్మగ్రాహి, సర్వం తెలిసినవాడు.

-ఖుర్ఆన్ 67:14

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 30/99

ఇస్లాం సందేశం

ٱلْخَبِيرُ

అల్ ఖబీర్

అల్ ఖబీర్ అంటే **అంతా తెలిసినవాడు, కనిపెట్టుకుని ఉండేవాడు** అని అర్థం. అల్లాహ్–అల్ ఖబీర్ ప్రతి చిన్న దానిని తెలుసుకోగలవాడు, కాని ఆయనను ఎవ్వరూ తెలుసుకోలేరు.

وَهُوَ ٱلْحَكِيمُ ٱلْخَبِيرُ

మరియు ఆయన (అల్లాహ్) మహా వివేచనాపరుడు, సర్వం తెలిసినవాడు.

-ఖుర్ఆన్ 6:18

ఇస్లాం సందేశం

اَلْحَلِيمُ

అల్ హలీమ్

అల్ హలీమ్ అంటే శాంతస్వభావుడు, ఓర్పుగల వాడు, సౌమ్యుడు, విశాలహృదయుడు, సహనశీలుడు, శిక్షించుటలో తొందరపడనివాడు అని అర్థం.

أَنَّ ٱللَّهَ غَفُورٌ حَلِيمٌ

నిశ్చయంగా అల్లాహ్ క్షమాశీలుడు, సహనశీలుడు (శాంత స్వభావుడు) అని తెలుసుకోండి.

-ఖుర్ఆన్ 2:235

ఇస్లాం సందేశం

ٱلْعَظِيمُ

అల్ అజీమ్

అల్ అజీమ్ అంటే **సర్వోన్నతుడు, పరమశ్రేష్ఠుడు, గొప్పతనం, ఔన్నత్యం గలవాడు** అని అర్థం. అల్లాహ్-అల్ అజీమ్ మన మేధకు, బుద్ధికి, ఊహకు అందనివాడు, గొప్పవాడు.

فَسَبِّحْ بِٱسْمِ رَبِّكَ ٱلْعَظِيمِ

కావున సర్వోన్నతుడైన నీ ప్రభువు నామాన్ని స్తుతించు.

-ఖుర్ఆన్ 56:74

ఇస్లాం సందేశం

ٱلْغَفُورُ

అల్ గఫూర్

అల్లాహ్–అల్ గఫూర్ అంటే **అమితంగా క్షమించేవాడని** అర్థం. తెలిసీ తెలియక చేసిన మన తప్పుల్ని ఆయన అమిత క్షమాగుణంతో క్షమిస్తున్నాడు. ఒక్క షిర్క్‌ను (అల్లాహ్‌ను కాదని మరొకర్ని ఆరాధించడం) తప్ప ఆయన తలిస్తే మన ఏ తప్పునైనా క్షమించగలడు

إِنَّهُۥ هُوَ ٱلْغَفُورُ

నిశ్చయంగా అల్లాహ్ పాపాలన్నింటినీ క్షమిస్తాడు.

–ఖుర్ఆన్ 39:53

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 34/99

ఇస్లాం సందేశం

ٱلشَّكُورُ

అష్ షకూర్

అష్ షకూర్ అంటే **కృతజ్ఞతలను ఆమోదించేవాడు, అంగీకరించేవాడు, తన దాసుల సత్కార్యాలను స్వీకరించేవాడు** అని అర్థం. అల్లాహ్-అష్ షకూర్ మాత్రమే మన వేడుకోలును, ప్రార్ధనను అంగీకరించేవాడు.

إِنَّهُۥ غَفُورٌ شَكُورٌ

నిశ్చయంగా ఆయన (అల్లాహ్) క్షమాశీలుడు, కృతజ్ఞతలను ఆమోదించేవాడు.

-ఖుర్ఆన్ 35:30

اَلْعَلِيُّ

అల్ అలియ్యు

అల్ అలియ్యు అంటే **మహోన్నతుడు, సర్వాధికుడు, సర్వోత్తముడు** అని అర్థం.

وَهُوَ ٱلْعَلِيُّ ٱلْعَظِيمُ

మరియు ఆయన (అల్లాహ్) మహోన్నతుడు, సర్వోత్తముడు.

-ఖుర్ఆన్ 2:255

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 36/99

ఇస్లాం సందేశం

ٱلْكَبِيرُ

అల్ కబీర్

అల్ కబీర్ అంటే **మహనీయుడు, మహత్వం, ప్రతాపం గలవాడు, గొప్పవాడు** అని అర్థం. అల్లాహ్–అల్ కబీర్ అందరికంటే గొప్పవాడు, ఈ విశ్వంలో మరెవ్వరికీ ఆ ఔన్నత్యం లేదు.

عَـٰلِمُ ٱلْغَيْبِ وَٱلشَّهَـٰدَةِ ٱلْكَبِيرُ ٱلْمُتَعَالِ

ఆయన (అల్లాహ్) అగోచర మరియు గోచర విషయాలన్నింటినీ తెలిసినవాడు, మహనీయుడు, సర్వోన్నతుడు.

–ఖుర్ఆన్ 13:9

ఇస్లాం సందేశం

اَلْحَفِيظُ

అల్ హఫీజ్

అల్ హఫీజ్ అంటే **రక్షకుడు, పర్యవేక్షకుడు, కాపాడేవాడు, పరిరక్షించేవాడు** అని అర్థం. అల్లాహ్-అల్ హఫీజ్ ఈ చరాచర సృష్టికి కర్త కాబట్టి ఆయన అందరికీ రక్షకుడు, కాపాడేవాడు.

إِنَّ رَبِّي عَلَىٰ كُلِّ شَيْءٍ حَفِيظٌ

నిశ్చయంగా, నా ప్రభువు (అల్లాహ్‌యే) ప్రతిదానికీ రక్షకుడు.

-ఖుర్ఆన్ 11:57

ٱلْمُقِيتُ

అల్ ముఖీత్

అల్ ముఖీత్ అంటే **పర్యవేక్షకుడు, నిర్వాహకుడు, శరణమిచ్చేవాడు, రక్షణనిచ్చేవాడు** అని అర్థం.
అల్లాహ్–అల్ ముఖీత్ విశ్వాధికారి, ప్రతిదానిపై తన దృష్టిని ఉంచివున్నవాడు, పరిశీలకుడు, ఆహారం ప్రసాదించేవాడు.

وَكَانَ ٱللَّهُ عَلَىٰ كُلِّ شَىْءٍ مُّقِيتًا

మరియు అల్లాహ్ సమస్తాన్నీ పర్యవేక్షిస్తూ ఉన్నాడు.

–ఖుర్ఆన్ 4:85

الْحَسِيبُ

అల్ హసీబ్

అల్ హసీబ్ అంటే **పరిగణించేవాడు, లెక్కతీసుకునేవాడు, లెక్కపెట్టేవాడు** అని అర్థం. అల్లాహ్–అల్ హసీబ్ తీర్పు దినాన ఈ లోకంలో మనం చేసిన మంచీచెడుల లెక్క తీసుకుంటాడు మన కర్మలను బట్టి ప్రతిఫలాన్నిస్తాడు.

إِنَّ ٱللَّهَ كَانَ عَلَىٰ كُلِّ شَيْءٍ حَسِيبًا

నిశ్చయంగా అల్లాహ్ ప్రతిదానికీ లెక్కతీసుకుంటాడు.

-ఖుర్ఆన్ 4:86

ఇస్లాం సందేశం

اَلْجَلِيْلُ

అల్ జలీల్

అల్ జలీల్ అంటే **మహిమాన్వితుడు, ఔన్నత్యుడు, సర్వశ్రేష్ఠుడు, ఘనత, వైభవం, విఖ్యాతి గలవాడు** అని అర్థం.

تَبٰرَكَ اسْمُ رَبِّكَ ذِى الْجَلٰلِ وَالْاِكْرَامِ

మహిమాన్వితుడు, దయామయుడూ అయిన నీ ప్రభువు(అల్లాహ్) పేరు ఎంతో శుభకరమైనది.

-ఖుర్ఆన్ 55:78

ఇస్లాం సందేశం

اَلْكَرِيمُ

అల్ కరీమ్

అల్ కరీమ్ అంటే **పరమదాత, దాతృత్వుడు, దానశీలుడు, ఔదార్యుడు, అత్యంత ఆదరణీయుడు** అని అర్థం. అల్లాహ్–అల్ కరీమ్ అందరికన్నా ఎక్కువ అనుగ్రహం కలవాడు. ఆయన దయ, కరుణ మనపై ఒక్క క్షణం లేకున్నా మనం ఈ లోకంలో జీవించలేము.

يَٰٓأَيُّهَا ٱلْإِنسَٰنُ مَا غَرَّكَ بِرَبِّكَ ٱلْكَرِيمِ

ఓ మానవుడా! పరమదాత అయిన నీ ప్రభువును గురించి ఏ విషయం నిన్ను మోసంలో పడవేసింది.

-ఖుర్ఆన్ 82:6

الرَّقِيبُ

అర్ రఖీబ్

అర్ రఖీబ్ **అంటే పరిశీలకుడు, కనిపెట్టు ఉండు, కావలి ఉండు, కాపాడు, గమనించు, భద్రంగా ఉంచువాడు** అనే అర్థాలున్నాయి. అల్లాహ్–అర్ రఖీబ్ మనల్ని ఎల్లప్పుడూ చూస్తూనే వున్నాడు. మన ప్రతి కదలికనూ ఆయన గమనిస్తూనే వున్నాడు.

إِنَّ ٱللَّهَ كَانَ عَلَيْكُمْ رَقِيبًا

నిశ్చయంగా అల్లాహ్ మీపై నిఘావేసి ఉన్నాడు.

-ఖుర్ఆన్ 4:1

ఇస్లాం సందేశం

الْمُجِيبُ

అల్ ముజీబ్

అల్ ముజీబ్ అంటే **జవాబిచ్చేవాడు, దాసుల మొరలను ఆలకించేవాడు, స్వీకరించేవాడు** అని అర్థం. అల్లాహ్–అల్ ముజీబ్ మాత్రమే మన ప్రార్థనలను ఆలకించి వాటికి సమాధానం ఇచ్చేవాడు. ఆయన్ని వదలి ఇతరుల ముందు మొరపెట్టుకోవటం కాలయాపన, నిరర్థకం తప్ప మరేమి కాదు.

إِنَّ رَبِّي قَرِيبٌ مُّجِيبٌ

నిశ్చయంగా నా ప్రభువు దగ్గరలోనే ఉన్నాడు.

ప్రార్థనలకు జవాబిస్తాడు.

–ఖుర్ఆన్ 11:61

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 44/99

ఇస్లాం సందేశం

ٱلْوَاسِعُ

అల్ వాసి

అల్ వాసి అంటే **సర్వవ్యాప్తి, అంతంలేనివాడు, విస్తారుడు, అత్యంత ఉదారుడు** అని అర్థం. అల్లాహ్-అల్ వాసి ప్రతి విషయంలో, ప్రతి ప్రాణి పట్ల అత్యంత ఉదార స్వభావంతో మెలుగుతూనే వుంటాడు.

إِنَّ ٱللَّهَ وَٰسِعٌ عَلِيمٌ

నిశ్చయంగా అల్లాహ్ సర్వవ్యాప్తి, సర్వజ్ఞుడు.

-ఖుర్ఆన్ 2:115

ఇస్లాం సందేశం

الْحَكِيمُ

అల్ హకీమ్

అల్ హకీమ్ అంటే **మహా వివేకవంతుడు, మహా వివేచనాపరుడు** అని అర్థం. అల్లాహ్-అల్ హకీమ్ సర్వమూ తెలిసినవాడు, ప్రతి ప్రాణి అంతర్ బాహ్యాలను తెలిసినవాడు.

إِنَّ ٱللَّهَ عَزِيزٌ حَكِيمٌ

నిశ్చయంగా అల్లాహ్ సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

-ఖుర్ఆన్ 31:27

اَلْوَدُوْدُ

అల్ వదూద్

అల్ వదూద్ అంటే అమితమైన ప్రేమగలవాడు అని అర్థం. అల్లాహ్-అల్ వదూద్ తన దాసుల పట్ల వాత్సల్యం, ప్రేమ గలవాడు. మానవ ప్రేమ పరిమితమైనది. క్షణక్షణానికి మారితుంది. కాని అల్లాహ్ ప్రేమ ఎడతెగనిది, అంతం లేనిది. పుట్టుక మొదలు గిట్టే వరకు మనిషిపై అల్లాహ్ కారుణ్య వాత్సల్యాలు కురుస్తూనే వుంటాయి. మరణించిన పిదప కూడా మనిషిపై అల్లాహ్ కారుణ్యం వర్షిస్తూనే వుంటుంది.

وَهُوَ الْغَفُورُ الْوَدُودُ

మరియు ఆయన (అల్లాహ్) అపారంగా క్షమించేవాడు, అమితంగా ప్రేమించేవాడు.

-ఖుర్ఆన్ 85:14

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 47/99

ఇస్లాం సందేశం

اَلْمَجِيْدُ

అల్ మజీద్

అల్ మజీద్ అంటే **విశిష్టత, ఘనత గలవాడు** అని అర్థం.
ప్రతి విషయంలో, ప్రతి కోణంలో ఆయనే అందరికన్నా
అధికుడు-శక్తియుక్తులలో, ప్రేమా వాత్సల్యాల్లో, క్షమాగుణంలో
సృజన శక్తిలో ఏ దృష్టితో చూసినా సరే ఈ విశ్వసృష్టికర్త
అయిన అల్లాహ్-అల్ మజీద్ మాత్రమే ఘనత గలవాడు.

إِنَّهُۥ حَمِيدٌ مَّجِيدٌ

మరియు ఆయన (అల్లాహ్) స్తుతించదగినవాడు,
మహా ఘనత కలవాడు.

-ఖుర్ఆన్ 11:73

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 48/99

ఇస్లాం సందేశం

ٱلْبَاعِثُ

అల్ బాయిస్

అల్ బాయిస్ అంటే **పునరుత్థరింపచేసేవాడు, పునరుత్థాన దినమున మానవులకు జీవం పోసేవాడు, మృతులను సమాధుల నుండి లేపేవాడు** అని అర్థం.

وَأَنَّ ٱللَّهَ يَبۡعَثُ مَن فِي ٱلۡقُبُورِ

నిశ్చయంగా అల్లాహ్ సమాధులలో ఉన్నవారిని తిరిగి లేపుతాడు.

-ఖుర్ఆన్ 22:7

الشَّهِيدُ

అష్ షహీద్

అష్ షహీద్ అంటే **సర్వసాక్షి, అన్నీ తెలిసినవాడు** అని అర్థం.
అల్లాహ్-అష్ షహీద్ ప్రతిదానికి సాక్ష్యంగా ఉండేవాడు.
ప్రతి చోటునీ, ప్రతి ప్రాణినీ ఆయన గమనిస్తూనే ఉన్నాడు.

وَٱللَّهُ عَلَىٰ كُلِّ شَىْءٍ شَهِيدٌ

మరియు అల్లాహ్ యే ప్రతిదానికి సాక్షి.

-ఖుర్ఆన్ 85:9

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 50/99

ఇస్లాం సందేశం

اَلْحَقُّ

అల్ హఖ్

అల్ హఖ్ అంటే **నిజమైన ఉనికి గలవాడు, విశ్వసింపదగివాడు** అని అర్థం. ఒక మనిషి అల్లాహ్ లేడన్న మాత్రన ఆయన ఉనికికి ఎలాంటి కొరతా ఏర్పడదు. అల్లాహ్ విశ్వసించని వారు కూడా ఆయన దయతోనే ఈ లోకంలో జన్మించారు, పోషించబడతున్నారు.

فَذَٰلِكُمُ ٱللَّهُ رَبُّكُمُ ٱلْحَقُّ

ఆయనే అల్లాహ్! మీ నిజమైన ప్రభువు.

-ఖుర్ఆన్ 10:32

ఇస్లాం సందేశం

الْوَكِيلُ

అల్ వకీల్

అల్ వకీల్ అంటే **దాసుల పనులు పూర్తి చేసేవాడు** అని అర్థం. మనిషి తాను తలపెట్టిన కార్యం నెరవేరకపోతే నిరాశా నిస్పృహలకు లోనై విరక్తి చెందుతాడు. అలాంటి సందర్భంలోనైనా మనిషిని ఆదుకునేది, అతని మొరను ఆలకించి గట్టెంకించేది కేవలం ఆ అల్లాహ్ అల్ వకీల్ మాత్రమే.

لَآ إِلَٰهَ إِلَّا هُوَ فَٱتَّخِذْهُ وَكِيلًا

ఆయన అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్య దైవం లేడు, కావున నీవు ఆయననే నీ కార్యసాధకునిగా చేసుకో.

-ఖుర్ఆన్ 73:9

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 52/99

ఇస్లాం సందేశం

اَلْقَوِيُّ

అల్ ఖవి

అల్ ఖవి అంటే **బలాఢ్యుడు, బలవంతుడు, బలశాలి, అతని ముందు ఎవరూ తల ఎత్తలేనివాడు** అని అర్థం. అల్లాహ్– అల్ ఖవి మాత్రమే అందరికంటే అధిక శక్తిసామర్థ్యాలు కలవాడు.

إِنَّ ٱللَّهَ قَوِيٌّ

నిశ్చయంగా అల్లాహ్ మహ బలవంతుడు.

–ఖుర్ఆన్ 8:52

ఇస్లాం సందేశం

ٱلْمَتِينُ

అల్ మతీన్

అల్ మతీన్ అంటే స్థైర్యవంతుడు, దృఢమైనవాడు,
ఏమాత్రం బలహీనతలేని బలవంతుడు అని అర్ధం.

إِنَّ ٱللَّهَ هُوَ ٱلرَّزَّاقُ ذُو ٱلْقُوَّةِ ٱلْمَتِينُ

నిశ్చయంగా అల్లాహ్! ఆయన మాత్రమే ఉపాధి ప్రదాత,
మహా బలవంతుడు, స్థైర్యంకలవాడు.

-ఖుర్ఆన్ 51:58

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 54/99

ఇస్లాం సందేశం

اَلْوَلِيُّ

అల్ వలీ

అల్ వలీ అంటే **ఆరాధ్యుడు, స్నేహితుడు, సహాయకుడు, సంరక్షకుడు** అని అర్ధం. అల్లాహ్–అల్ వలీ ఆహారాన్ని, ఆశ్రయాన్ని ఇచ్చి అనుక్షణం మనల్ని కాపాడుతున్నడు.

وَمَا لَكُم مِّن دُونِ ٱللَّهِ مِن وَلِيٍّ وَلَا نَصِيرٍ

అల్లాహ్ తప్ప మిమ్మల్ని రక్షించేవాడు గానీ, సహాయం చేసేవాడు గానీ మరెవ్వడూ లేడు.

–ఖుర్ఆన్ 2:107

ٱلْحَمِيدُ

అల్ హమీద్

అల్ హమీద్ ప్రశంసనీయుడు, ప్రశంసార్హుడు.
సర్వస్తోత్రాలకు అర్హుడు అని అర్థం.

وَإِنَّ ٱللَّهَ لَهُوَ ٱلْغَنِيُّ ٱلْحَمِيدُ

నిశ్చయంగా అల్లాహ్! ఆయన మాత్రమే
స్వయంసమృద్ధుడు, ప్రశంసనీయుడు.

-ఖుర్ఆన్ 22:64

الْمُحْصِي

అల్ ముహ్సి

అల్ ముహ్సి అంటే **సర్వగ్రాహిణి, ప్రతిదానిని గ్రహించేవాడు, అదుపులో ఉంచేవాడు, లెక్కపెట్టేవాడు** అని అర్థం.

وَكُلَّ شَيْءٍ أَحْصَيْنَٰهُ كِتَٰبًا

మేము ప్రతి విషయాన్ని లిఖించి, లెక్కించి ఉంచాము.

-ఖుర్ఆన్ 78:29

اَلْمُبْدِئُ

అల్ ముబ్‌ది

అల్ ముబ్‌ది అంటే **ప్రభవింపజేసేవాడు, ప్రారంభకుడు, మొదటిసారి కొత్తగా సృష్టించేవాడు, లేమి నుండి ఉనికిలోకి తెచ్చేవాడు** అని అర్థం.

ٱللَّهُ يَبْدَؤُا۟ ٱلْخَلْقَ ثُمَّ يُعِيدُهُۥ

సృష్టిని ఆరంభించేవాడు, దానిని తిరిగి ఉనికిలోకి తెచ్చేవాడూ కేవలం అల్లాహ్ మాత్రమే!

-ఖుర్‌ఆన్ 10:34

ఇస్లాం సందేశం

الْمُعِيْدُ

అల్ ముఈద్

అల్ ముఈద్ **తిరిగి ఉనికిలోకి తెచ్చేవాడు, పూర్వస్థికి తెచ్చేవాడు.** అని అర్థం.

اللَّهُ يَبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيدُهُ ثُمَّ إِلَيْهِ تُرْجَعُونَ

సృష్టిని ఆరంభించినవాడు అల్లాహ్‌యే.
దానిని తిరిగి ఉనికిలోకి(పూర్వస్థితిలోకి) తెస్తాడు,
తరువాత మీరంతా ఆయన వైపునకే మరలింపబడతరు.

-ఖుర్ఆన్ 30:11

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 59/99

ఇస్లాం సందేశం

اَلْمُحْيِي

అల్ ముహ్యీయ్

అల్ ముహ్యీయ్ **అంటే జీవనమిచ్చేవాడు,**
సజీవపరిచేవాడు అని అర్థం.

إِنَّ ٱلَّذِىٓ أَحْيَاهَا لَمُحْيِ ٱلْمَوْتَىٰٓ

నిశ్చయంగా దీనిని(ఈ భూమిని) బ్రతికించి లేపే
ఆయన (అల్లాహ్‌యే) మృతులను కూడా బ్రతికించి లేపుతాడు.

-ఖుర్‌ఆన్ 41:39

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 60/99

ఇస్లాం సందేశం

اَلْمُمِيْتُ

అల్ ముమీత్

అల్ ముమీత్ అంటే **మరణమిచ్చేవాడు** అని అర్థం.

وَأَنَّهُۥ هُوَ أَمَاتَ وَأَحْيَا

నిశ్చయంగా, ఆయనే (అల్లాహ్)
మరణింపజేసేవాడు మరియు
జీవితాన్ని ప్రసాదించేవాడు.

-ఖుర్ఆన్ 53:44

ఇస్లాం సందేశం

ٱلْحَيُّ

అల్ హయ్యు

అల్ హయ్యు అంటే **సజీవుడు,**

నిత్యజీవుడు, శాశ్వతుడు అని అర్థం.

هُوَ ٱلْحَيُّ لَآ إِلَٰهَ إِلَّا هُوَ

ఆయన (అల్లాహ్) సజీవుడు.

ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు.

-ఖుర్ఆన్ 40:65

ఇస్లాం సందేశం

ٱلْقَيُّومُ

అల్ ఖయ్యూమ్

అల్ ఖయ్యూమ్ అంటే **శాశ్వితుడు, నిరంతరుడు, విశ్వవ్యవస్థకు ఆధారభూతుడు** అని అర్ధం.

అల్లాహ్-అల్ ఖయ్యూమ్ చావు పుట్టుకలకు అతీతుడు నిత్యుడు, తన స్వశక్తితో విశ్వాన్ని పరిరక్షించేవాడు.

ٱللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلْحَىُّ ٱلْقَيُّومُ

అల్లాహ్ ఆయన తప్ప మరొక ఆరాధ్య దైవం లేదు.

ఆయన సజీవుడు, విశ్వవ్యవస్థకు ఆధారభూతుడు.

-ఖుర్ఆన్ 2:255

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 63/99

ఇస్లాం సందేశం

اَلْوَاجِدُ

అల్ వాజిద్

అల్ వాజిద్ అంటే **అధిపతి, నిరపేక్షాపరుడు, కనుగొన, కనిపెట్ట, గ్రహించ కలవాడు** అని అర్థం.

وَوَجَدَكَ ضَآلًّا فَهَدَىٰ

మరి నిన్ను మార్గం తెలియనివానిగా గ్రహించి, సన్మార్గం చూపలేదా?

-ఖుర్ఆన్ 93:7

الْمَاجِدُ

అల్ మాజిద్

అల్ మాజిద్ అంటే **ఘనత గలవాడు, వైభవం, విశిష్టత గలవాడు, ప్రశంసనీయుడు, గౌరవనీయుడు** అని అర్థం.

إِنَّهُ حَمِيدٌ مَّجِيدٌ

నిశ్చయంగా,ఆయనే (అల్లాహ్) సర్వ స్తోత్రాలకు అర్హుడు, మహా ఘనత గలవాడు.

-ఖుర్ఆన్ 11:73

ఇస్లాం సందేశం

اَلْوَاحِدُ

అల్ వాహిద్

అల్ వాహిద్ అంటే **అద్వితీయుడు**,
ఒకే ఒక్కడు, ఏకైకుడు అని అర్థం.

وَإِلَٰهُكُمْ إِلَٰهٌ وَاحِدٌ ۖ لَّا إِلَٰهَ إِلَّا هُوَ الرَّحْمَٰنُ الرَّحِيمُ

మరియు మీ ఆరాధ్యదైవం కేవలం
ఆ అద్వితీయుడు (అల్లాహ్) మాత్రమే.
ఆయన తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేదు.

-ఖుర్ఆన్ 2:163

الأَحَدُ

అల్ అహద్

అల్ అహద్ అంటే **అద్వితీయుడు,**
ఒకే ఒక్కడు, ఏకైకుడు అని అర్థం.
అల్లాహ్-అల్ అహద్ సాటిలేనివాడు, సరి సమానులు లేనివాడు.

قُلْ هُوَ ٱللَّهُ أَحَدٌ

ఇలా చెప్పు: ఆ అల్లాహ్ (దేవుడు) ఒక్కడే (అద్వితీయుడు)

-ఖుర్ఆన్ 112:1

ఇస్లాం సందేశం

ٱلصَّمَدُ

అస్ సమద్

అస్ సమద్ అంటే **నిరపేక్షాపరుడు, ఎవరిపైనా ఆధారపడని** వాడు. అల్లాహ్-అస్ సమద్‌కు ఎవరి ఆధారమూ అక్కర్లేదు. ఆయన ఎవరికీ జన్మించలేదు. అందరినీ సృష్టించి, అందరి అవసరాలూ తీరుస్తూ, ఏ అవసరమూ లేనివాడైన ఒక్క అల్లాహ్ మాత్రమే ఆరాధించదగినవాడు.

ٱللَّهُ ٱلصَّمَدُ

అల్లాహ్ ఎవ్వరి అక్కరాలేనివాడు.

-ఖుర్ఆన్ 112:2

ఇస్లాం సందేశం

اَلْقَادِرُ

అల్ ఖాదిర్

అల్ ఖాదిర్ అంటే **సర్వసమర్థుడు, ప్రతీది చేయగల సమర్థుడు, శక్తి సామర్థ్యాలు కలవాడు** అని అర్థం. అల్లాహ్-అల్ ఖాదిర్‌కు అసాధ్యమంటూ ఏది లేదు.

وَاللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ

మరియు అల్లాహ్ ప్రతీది చేయగల సమర్థుడు.

-ఖుర్ఆన్ 2:284

ఇస్లాం సందేశం

اَلْمُقْتَدِرُ

అల్ ముఖ్తదిర్

అల్ ముఖ్తదిర్ అంటే **సర్వాధికారి, ప్రబలుడు, ప్రతిదానిపై సంపూర్ణ అధికారంకలవాడు** అని అర్థం.

وَكَانَ ٱللَّهُ عَلَىٰ كُلِّ شَىْءٍ مُّقْتَدِرًا

అల్లాహ్‌కు ప్రతిదానిపై తిరుగులేని అధికారముంది.

-ఖుర్ఆన్ 18:45

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 70/99

ఇస్లాం సందేశం

الْمُقَدِّمُ

అల్ ముఖద్దిమ్

అల్ ముఖద్దిమ్ అంటే **అందరికంటే ముందువాడు, ముందుకు నడిపేవాడు** అని అర్థం.

لَكُم مِّيعَادُ يَوْمٍ لَّا تَسْتَأْخِرُونَ عَنْهُ سَاعَةً وَلَا تَسْتَقْدِمُونَ

మీ కొరకు ఒక రోజు వ్యవధి నిర్ణయించబడి ఉంది: మీరు దాని రాకను ఒక్క ఘడియ వెనుకకూ చేయలేరు లేద (ఒక్క ఘడియ) ముందుకునూ చేయలేరు.

-ఖుర్ఆన్ 34:30

ఇస్లాం సందేశం

ٱلْمُؤَخِّرُ

అల్ ముఅఖ్ఖిర్

అల్ ముఅఖ్ఖిర్ అంటే **వ్యవధినిచ్చేవాడు, ఒక కార్యాన్ని నిలుప గలవాడు, ఆలస్యం చేయగలవాడు** అని అర్థం.

يَغْفِرْ لَكُم مِّن ذُنُوبِكُمْ وَيُؤَخِّرْكُمْ إِلَىٰٓ أَجَلٍ مُّسَمًّى

అల్లాహ్ మీ పాపాలను క్షమిస్తాడు. ఒక నిర్ణీత గడువు వరకు మీకు అవకాశం ఇస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ నిర్ణయించిన గడువు వచ్చేసిందంటే ఇక అది వాయిదా పడటమంటూ ఉండదు.

-ఖుర్ఆన్ 71:4

ఇస్లాం సందేశం

الأَوَّلُ

అల్ అవ్వల్

అల్ అవ్వల్ అంటే **ప్రథముడు, మొదటి వాడు, ఆద్యుడు, సర్వ సృష్టిరాసుల సృష్టికి పూర్వమే ఉన్నవాడు, అందరికంటే మొట్ట మొదటివాడు** అని అర్థం.

هُوَ ٱلْأَوَّلُ وَٱلْءَاخِرُ

ఆయనే(అల్లాహ్‌యే) ఆరంభమూ(మొదటివాడు) మరియు ఆయనే అంతమూ.

-ఖుర్ఆన్ 57:3

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 73/99

ఇస్లాం సందేశం

الآخِرُ

అల్ ఆఖిర్

అల్ ఆఖిర్ అంటే **అంతిముడు, చివరికి మిగిలేవాడు, సర్వ సృష్టిరాసుల వినాశం తరువాత కూడా ఉండేవాడు, అందరూ నశించిన తర్వాత కూడా మిగిలి ఉండేవాడు** అని అర్థం.

هُوَ ٱلْأَوَّلُ وَٱلْآخِرُ

ఆయనే(అల్లాహ్‌యే) ఆరంభమూ(మొదటివాడు)
మరియు ఆయనే అంతమూ(చివరివాడు).

-ఖుర్ఆన్ 57:3

ఇస్లాం సందేశం

ٱلظَّاهِرُ

అజ్జాహిర్

అజ్జాహిర్ అంటే **గోచరుడు, బాహ్యం** అని అర్థం.
అల్లాహ్-అజ్జాహిర్ తన జ్ఞానంతో ప్రతిచోట ఉంటాడు.

هُوَ ٱلْأَوَّلُ وَٱلْآخِرُ وَٱلظَّٰهِرُ

**ఆయనే(అల్లాహ్‌యే) ఆరంభమూ మరియు
ఆయనే అంతమూ మరియు ఆయనే బాహ్యం.**

-ఖుర్ఆన్ 57:3

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 75/99

ఇస్లాం సందేశం

ٱلْبَاطِنُ

అల్ బాతిన్

అల్ బాతిన్ అంటే **అగోచరుడు, నిగూఢం,**
దృష్టికి గోచరించని వాడు, గోప్యమైనవాడు అని అర్థం.

وَٱلظَّٰهِرُ وَٱلْبَاطِنُ

ఆయనే(అల్లాహ్‌యే) బాహ్యం,
మరియు ఆయనే నిగూఢం.

-ఖుర్ఆన్ 57:3

ఇస్లాం సందేశం

اَلْوَالِي

అల్ వాలీ

అల్ వాలీ అంటే **ఆరాధ్యుడు, స్నేహితుడు, సహాయకుడు, సంరక్షకుడు, అండగా నిలుచువాడు, యజమాని** అని అర్థం.

وَمَا لَهُم مِّن دُونِهِۦ مِن وَالٍ

మరియు వారికి ఆయన (అల్లాహ్) తప్ప మరొక స్నేహితుడు (ఆదుకునేవాడు) లేడు.

–ఖుర్ఆన్ 13:11

ఇస్లాం సందేశం

اَلْمُتَعَالِي

అల్ ముతఅల్

అల్ ముతఅల్ అంటే **సర్వోన్నతుడు,**
విశ్వంలో ఉన్న ప్రతి దానికంటే అత్యున్నతుడు అని అర్థం.

عَٰلِمُ ٱلْغَيْبِ وَٱلشَّهَٰدَةِ ٱلْكَبِيرُ ٱلْمُتَعَالِ

మరియు ఆయన (అల్లాహ్) అగోచర
మరియు గోచర విషయాలన్నింటిని ఎరిగిన వాడు.
మహనీయుడు, సర్వోన్నతుడు.

-ఖుర్ఆన్ 13:9

ఇస్లాం సందేశం

اَلْبَرُّ

అల్ బర్

అల్ బర్ అంటే **మహోపకారి, దయామయుడు,సహాయం, ఉపకారం చేసేవాడు** అని అర్థం. అల్లాహ్–అల్ బర్ తన సృష్టితాలపట్ల నిరంతరం ఉపకారం చేస్తూనే వుంటాడు.

إِنَّهُۥ هُوَ ٱلْبَرُّ ٱلرَّحِيمُ

నిశ్చయంగా,ఆయన (అల్లాహ్) మహోపకారి, అపార కరుణా ప్రదాత!

-ఖుర్ఆన్ 52:28

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 79/99

ఇస్లాం సందేశం

اَلتَّوَّابُ

అత్ తవ్వాబ్

అత్ తవ్వాబ్ అంటే పాపుల **పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడు** అని అర్థం. తప్పు చేయటం మానవ సహజం. చిన్న దోషమైనా, పెద్ద దోషమైనా దానిపట్ల పశ్చాత్తాపం చెందటం, క్షమించమని అల్లాహ్‌ను వేడుకోవటం విశ్వాసుల లక్షణం.

إِنَّهُۥ كَانَ تَوَّابًا

ఆయనే (అల్లాహ్) పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడు.

-ఖుర్ఆన్ 110:3

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 80/99

ఇస్లాం సందేశం

اَلْمُنْتَقِمُ

అల్ ముంతఖిమ్

అల్ ముంతఖిమ్ అంటే **ప్రతీకారం చేయగల వాడు,**
పాపాలకు తగిన శిక్ష విధించేవాడు అని అర్థం.

إِنَّا مِنَ ٱلْمُجْرِمِينَ مُنتَقِمُونَ

నిశ్చయంగా, మేము అపరాధులకు ప్రతీకారం చేసి తీరుతాము.

-ఖుర్ఆన్ 32:22

ఇస్లాం సందేశం

ٱلْعَفُوُّ

అల్ అఫువ్

అల్ అఫువ్ అంటే **మన్నించేవాడు, పాపాలను అత్యధికాంగా క్షమించే వాడు** అని అర్ధం. అల్లాహ్-అల్ అఫువ్ ప్రతి మనిషికీ వ్యవధినిస్తూ పోతాడు జీవితాంతం వరుకూ మనల్ని మన్నిస్తూనే వుంటాడు.

وَكَانَ ٱللَّهُ عَفُوًّا غَفُورًا

అల్లాహ్ మన్నించేవాడు, క్షమాశీలుడు.

-ఖుర్ఆన్ 4:99

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 82/99

ఇస్లాం సందేశం

ٱلرَّؤُوفُ

అర్ రవూఫ్

అర్ రవూఫ్ అంటే **కనికరుడు, దయామయుడు,**
సున్నితంగా ఆదరించే వాడు అని అర్థం.

وَأَنَّ ٱللَّهَ رَءُوفٌ رَّحِيمٌ

నిశ్చయంగా, అల్లాహ్ మహాకనికరుడు,
అపార కరుణాప్రదాత.

-ఖుర్ఆన్ 24:20

ఇస్లాం సందేశం

مَالِكُ الْمُلْكِ

మాలికుల్ ముల్క్

మాలికుల్ ముల్క్ అంటే **విశ్వసామ్రాజ్యాధిపతి**,

ఎవరికీ ఎటువంటి అధికారం లేని సామ్రాజ్యానికి పాలకుడు.

ٱللَّهُمَّ مَٰلِكَ ٱلْمُلْكِ تُؤْتِى ٱلْمُلْكَ مَن تَشَآءُ وَتَنزِعُ ٱلْمُلْكَ مِمَّن تَشَآءُ

ఓ అల్లాహ్! విశ్వసామ్రాజ్యాధిపతి!

నీవు ఇష్టపడిన వారికి రాజ్యధికారాన్ని ప్రసాదిస్తావు మరియు నీవు కోరిన వారిని రాజ్యధికారం నుండి తొలగిస్తావు.

-ఖుర్ఆన్ 3:26

ذُو الْجَلَالِ وَالإِكْرَامِ

జుల్-జలాలి వల్-ఇక్రామ్

జుల్-జలాలి వల్-ఇక్రామ్ అంటే **మహిమాన్వితుడు**, **ఔన్నత్యుడు-గౌరవుడు, గౌరవం ప్రసాదించే వాడు** అని అర్థం.

وَيَبْقَىٰ وَجْهُ رَبِّكَ ذُو الْجَلَالِ وَالْإِكْرَامِ

మరియు మిగిలి వుండేది, కేవలం మహిమాన్వితుడు మరియు పరమ దాత అయిన నీ ప్రభువు ముఖం (ఉనికి) మాత్రమే!

-ఖుర్ఆన్ 55:27

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 85/99

ఇస్లాం సందేశం

الْمُقْسِطُ

అల్ ముఖ్సిత్

అల్ ముఖ్సిత్ అంటే **నిష్పక్షపాతుడు, న్యాయపరిరక్షకుడు, న్యాయవంతుడు, న్యాయంగా ధర్మంగా ప్రవర్తించేవాడు** అని అర్థం.

وَٱدْعُوهُ مُخْلِصِينَ لَهُ ٱلدِّينَ

మరియు ధర్మాన్ని(ఆరాధనను) కేవలం ఆయన (అల్లాహ్) కొరకే ప్రత్యేకించుకొని ఆయనను మాత్రమే ప్రార్థించండి.

-ఖుర్ఆన్ 7:29

ఇస్లాం సందేశం

ٱلْجَامِعُ

అల్ జామి

అల్ జామి అంటే **సమావేశపరచేవాడు, ప్రోగుచేసే, కూడబెట్టే వాడు, అందరినీ ఒకచోట చేర్చేవాడు** అని అర్థం.

رَبَّنَآ إِنَّكَ جَامِعُ ٱلنَّاسِ لِيَوْمٍ

ఓ మా ప్రభూ! నిశ్చయంగా నీవే మనవులందరినీ, నిస్సందేహంగా రాబోయే, ఆ దినమిన సమావేశపరచేవాడవు.

–ఖుర్ఆన్ 3:9

ఇస్లాం సందేశం

اَلْغَنِيُّ

అల్ గని

అల్ గని అంటే **స్వయంసమృద్ధుడు, సర్వసంపన్నుడు, నిరపేక్షాపరుడు, అక్కరలేనివాడు** అని అర్థం.

اَللّٰهَ غَنِيٌّ عَنِ الْعٰلَمِيْنَ

నిశ్చయంగా, అల్లాహ్ సమస్త లోకాలవారి అవసరంలేని స్వయం సమృద్ధుడు.

–ఖుర్ఆన్ 3:97

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 88/99

ఇస్లాం సందేశం

اَلْمُغْنِي

అల్ ముగ్ని

అల్ ముగ్ని అంటే **భాగ్యదాత, ధనసంపత్తులు, భోగభాగ్యాలు ప్రసాదించేవాడు** అని అర్థం.

وَأَنَّهُۥ هُوَ أَغْنَىٰ

మరియు నిశ్చయంగా,

ఆయనే (అల్లాహ్) సంపన్నునిగా చేసేవాడు.

-ఖుర్ఆన్ 53:48

اَلْمَانِعُ

అల్ మాని

అల్ మాని అంటే **నిషేధించేవాడు, వారించేవాడు, ఆపేవాడు, తప్పించేవాడు** అని అర్థం.

أَمَّنْ هَٰذَا ٱلَّذِى يَرْزُقُكُمْ إِنْ أَمْسَكَ رِزْقَهُۥ

ఒకవేళ ఆయన (అల్లాహ్) మీ జీవనోపాధిని ఆపివేస్తే, మీకు జీవనోపాధి ఇచ్చేవాడు ఎవడున్నాడు?

-ఖుర్ఆన్ 67:21

ఇస్లాం సందేశం

اَلضَّآرُّ

అద్ దార్

అద్ దార్ అంటే **హానిచేయగలవాడు,**
తాను కోరిన వానికి అపాయం, బాధ,
కలిగించగలవాడు అని అర్థం.

وَإِن يَمْسَسْكَ ٱللَّهُ بِضُرٍّ فَلَا كَاشِفَ لَهُۥٓ إِلَّا هُوَ

మరియు అల్లాహ్ నీకు ఏదైనా హాని కలిగిస్తే!
ఆయన తప్ప మరెవ్వరూ దానిని తొలగించలేరు.

–ఖుర్ఆన్ 6:17

ఇస్లాం సందేశం

النَّافِعُ

అన్ నాఫి

అన్ నాఫి అంటే **మేలు చేసేవాడు,**
తాను కోరిన వానికి సహాయం లేక లాభం చేసేవాడు,
లాభం చేకూర్చేవాడు అని అర్థం.

فَمَن يَمْلِكُ لَكُم مِّنَ اللَّهِ شَيْئًا إِنْ أَرَادَ بِكُمْ ضَرًّا أَوْ أَرَادَ بِكُمْ نَفْعًا

ఒకవేళ అల్లాహ్ మీకు నష్టం చేయదలిస్తే,
లేదా లాభం చేయదలిస్తే,
ఆయన నుండి మిమ్మల్ని తప్పించగల శక్తి ఎవరికుంది?

-ఖుర్ఆన్ 48:11

ఇస్లాం సందేశం

ٱلنُّورُ

అన్ నూర్

అన్ నూర్ అంటే **వెలుగు, కాంతికి నిలయం,**
వెలుగు ప్రసాదించేవాడు అని అర్థం.
అల్లాహ్ ఆరాధనే మన జీవితానికి వెలుగు.

ٱللَّهُ نُورُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ

అల్లాహ్ ఆకాశాలకూ మరియు భూమికీ వెలుగు.

-ఖుర్ఆన్ 24:35

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 93/99

ఇస్లాం సందేశం

الْهَادِي

అల్ హాది

అల్ హది అంటే **మార్గదర్శకుడు, సన్మార్గంచూపువాడు, మార్గం చూపేవాడు** అని అర్థం.

وَإِنَّ ٱللَّهَ لَهَادِ ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِلَىٰ صِرَٰطٍ مُّسْتَقِيمٍ

నిశ్చయంగా,అల్లాహ్ విశ్వసించే వారికి
రుజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు.

-ఖుర్ఆన్ 22:54

ఇస్లాం సందేశం

ٱلْبَدِيعُ

అల్ బదీ

అల్ బదీ అంటే **ఆరంభకుడు, ప్రారంభకుడు, మొదటిసారి కొత్తగా సృష్టించువాడు** అని అర్థం.

بَدِيعُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ

ఆయనే(అల్లాహ్) ఆకాశాలనూ మరియు భూమినీ
ఏ నమూనా లేకుండా ఆరంభించిన(సృష్టించిన) వాడు.

-ఖుర్ఆన్ 2:117

ఇస్లాం సందేశం

اَلْبَاقِي

అల్ బాఖీ

అల్ బాఖీ అంటే **నిత్యుడు, మిగిలి ఉండేవాడు, చిరస్థాయిగా ఉండేవాడు, శాశ్వతుడు, శాశ్వతంగా ఉండేవాడు** అని అర్థం.

وَاللَّهُ خَيْرٌ وَأَبْقَىٰ

అల్లాహ్‌యే సర్వశ్రేష్ఠుడు మరియు శాశ్వతంగా ఉండేవాడు.

-ఖుర్ఆన్ 20:73

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 96/99

ఇస్లాం సందేశం

اَلْوَارِثُ

అల్ వారీస్

అల్ వారీస్ అంటే **వారసుడు, మిగిలి ఉండేవాడు, చిరస్థాయిగా ఉండేవాడు** అని అర్థం.

وَإِنَّا لَنَحْنُ نُحْيِۦ وَنُمِيتُ وَنَحْنُ الْوَارِثُونَ

మరియు నిశ్చయంగా, మేమే జీవన్మరణాలను ఇచ్చేవారము; మరియు చివరకు మేమే వారసులుగా మిగిలేవారము.

-ఖుర్ఆన్ 15:23

99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు 97/99

ఇస్లాం సందేశం

ٱلرَّشِيدُ

అర్ రషీద్

అర్ రషీద్ అంటే **సన్మార్గగామిని,**
సన్మార్గం చూపేవాడు అని అర్థం.

لَآ إِكۡرَاهَ فِي ٱلدِّينِۖ قَد تَّبَيَّنَ ٱلرُّشۡدُ

ధర్మం విషయంలో బలవంతం లేదు. వాస్తవానికి
సన్మార్గం, దుర్మార్గం నుండి సుస్పష్టం చేయబడింది.

-ఖుర్ఆన్ 2:256

ఇస్లాం సందేశం

الصَّبُورُ

అస్ సబూర్

అస్ సబూర్ అంటే **శాంత స్వభావుడు,**

సహనం, ఓర్పులను పాటించే వాడు.

إِنَّ ٱللَّهَ مَعَ ٱلصَّٰبِرِينَ

నిశ్చయంగా, అల్లాహ్ సహనం గలవారితో ఉంటాడు.

-ఖుర్ఆన్ 2:153

ఇస్లాం సందేశం